23న సీఎం బహిరంగ సభ

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



బిజినేపల్లి సమీపంలో సభాస్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

బిజినేపల్లి, ఏప్రిల్ 20 : ఈనెల 23వ తేదీన మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మండల కేంద్రంలోని వనపర్తి వెళ్లే దారిలో గల స్థలాన్ని ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ లక్ష మందితో నిర్వహించే బహిరంగ సభకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపా రు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్‌రె డ్డి, కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవి, గద్వాల జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, నాయకులు నాగేశ్, తిరుపతయ్య, రాములు, అమృతరెడ్డి, గోవింద్, చందులాల్, రామచందర్, పాషా ఉన్నారు.

చెట్టెక్కి పార్లమెంట్ ప్రచారం

కొల్లాపూర్, ఏప్రిల్ 20 : కొల్లాపూర్ మండలంలోని అంకిరావుపల్లి, కుడికిళ్ల, నార్లాపూర్, ముక్కిడిగుండం, బోడబండతండాలో శనివారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రచారం నిర్వహించారు. బోడబండతండాకు చేరుకున్న మంత్రి సమీపంలోని మామిడితోటలో ఓ చెట్టుకింద గిరిజనులతో సమావేశమయ్యారు. మామిడి చెట్టు ఎక్కి మైక్‌తో జూపల్లి ప్రసంగించడం అక్కడున్న వారు ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం మంత్రి కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధిని వివరించారు. మల్లురవి గెలిపించాలని కోరారు.

రాజకీయాలకతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ హన్మంత్‌నాయక్, పీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రంగినేని జగదీశ్వరుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాముయాదవ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ రఘుపతిరావు, రాజశేఖర్‌రావు ఉన్నారు.

అలసత్వం వహిస్తే సహించేది లేదు

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

వంగూరు, ఏప్రిల్ 20 : గ్రామాల్లో తాగునీటి విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ భీమమ్మలాలూయాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే వివిధ శాఖల మండల అధికారులు ఎజెండా వారీగా తమ శాఖల ప్రగతిని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు గ్రామాల్లో తాగునీరు ఉండికూడ వాటిని సక్రమంగా వినియోగించడంలో పంచాయతీ కార్యదర్శులు విఫలమవుతున్నారన్నారు. వచ్చే రెండు నెలలు తాగునీరు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు ఉంటాయన్నారు. నీటి వసతి లేని గ్రామాల్లో రైతులు వ్యవసాయ బోర్లను లీజ్‌కు తీసుకుని వినియోగించాలని కోరారు. పోతారెడ్డిపల్లిలో ప్రాగ్రెస్‌లో ఉన్న విద్యుత్ లైన్ ఏర్పాటును వెంటనే పూర్తి చేయాలని ఏఈకి సూచించారు. సమావేశం లో జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సంధ్యా రసింహారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, జెడ్పీ కో-అప్షన్ హామీద్, ఎంపీడీవో విజయభాస్కర్, డీటీ వెంకటరమణ, ఎంఈవో శంకర్‌నాయక్, ఏఈ తనూజ, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

సర్వీసు నుంచి తొలగించాలి

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 20 : బిజినేపల్లి మండలంలో మూగ యువతిపై లైంగిక దాడికి పాల్పడిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని సర్వీసు నుంచి తొలగించి సస్పెండ్ చేయాలని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గౌతమ్ శనివారం ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. సస్పెండ్ చేయడం తాత్కాలిక చర్య అని, పలుకుబడి ఉపయోగించి మళ్లీ ఉద్యోగంలో చేరే అవకాశం ఉందన్నారు. పూర్తిగా సర్వీసు నుంచి తొలగించాలని కోరారు.

Before the Hon'ble Arbitrator /
Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.57 of 2023
Between
SHRIRAM RAGHAVENDRA CHITS
BR. Mahabubnagar ... Disputant
And
T. Subhash and others ... Opponents
NOTICE
To
1) T. Subhash, S/o T. Venkatramulu, aged 43 years, Occ: Pro. M/s Subhash Chiken Center & Poultry Feed Supplaments at Nagarkurnool town & Dist. R/o H.No.22-55, Santha Bazar, Nagarkurnool town & Dist.
2) K. Veera Raghavulu, S/o K. Beemaiah, age 64 years, Occ: Pro. M/s Harini Jewellens at Santha Bazar Nagarkurnool town & Dist., R/o H.No.18-10/1, Sanjaynagar Colony, Nagar Kurnool town & Dist.
3) C. Rajender Babu, S/o C. Srinivasulu, aged 46 years, Occ: Pro. M/s Rani Jewellens at Nagarkurnool town & Dist., R/o H.No.12-85, Santha Bazar, Nagarkurnool Town & Dist.
4) T. Gopal S/o T. Ramulu, aged 61 years, Occ: Business, R/o H.No.22-55, Santha Bazar, Nagarkurnool town & Dist. Opponents 1 to 4
Claim for Recovery of Rs.1,12,575/- (Rupees One Lakh Twelve Thousand Five Hundred Seventy Five Only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 27-04-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

WANTED
★హైదరాబాద్‌లో ఆర్థికంగా స్థిరపడడానికి అద్భుత అవకాశం కష్టపడి పనిచేసే వారికి మంచి సంపాదన, ఫ్రీ వసతి + భోజనం కలదు. ఫోన్: 8121748850
NT-340525

LAND FOR SALE
★మహబూబ్‌నగర్ నాగర్ కర్నూర్ వనపర్తి కొల్లాపూర్ ఏరియాలో భూములు కొనబడును అమ్మబడును. ఫోన్: 8977221649.
NT-311897

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED TEACHERS
★RBVRR Reddy Model High School (English Medium), NH-44, Williamkonda, Kothakota (Mdl), Wanaparthy Dist., requires Qualified and Experienced Teachers for all subjects for classes 5th to 10th. Boarding & Lodging provided. Mail your Resume to : rbvrrmhs1995@gmail.com contact No. 7032039346
NT-311989

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించుకుందాం

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పెంట్లవెల్లి, ఏప్రిల్ 20 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వేంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ వచ్చిన నాలుగు నెలల్లోనే కష్టాలు మొదలయ్యాయని, మోసపూరిత హామీలతో అసెంబ్లీల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు మరోసారి నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. పంటలు ఎండిపోతుంటే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కనీసం పట్టింపులేకుండా ఉండడం విచారకరమన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని గులాబీ జెండా ఎగురవేద్దామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ విజయరామారావు, కొండూరు ఎంపీటీసీ వేంకటేశ్వర్లు, జటప్రోల్ మాజీ సర్పంచ్ ఎస్‌కే ఖాజా, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రఫీ, రామకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్‌ఉస్సేన్, నాయకులు రాజు, వెంకటస్వామి ఉన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెబుదాం

- 70 లక్షల మాదిగ జనాభాకు ఒక్క సీటూ కేటాయించలే
- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- ఎమ్మార్పీఎస్ జాతీయ సీనియర్ నాయకుడు గణేశ్‌మాదిగ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖైరతాబాద్, ఏప్రిల్ 20 : 'రాష్ట్ర జనాభాలో 70 లక్షల మంది మాదిగలు ఉన్నారు.. అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ స్థానం నుంచి ఒక్క సీటు కూడా ఇవ్వలేదు.. ఆ పార్టీకి బుద్ధి చెప్పే సమయం వచ్చింది' అని ఎమ్మార్పీఎస్ జాతీయ సీనియర్ నాయకుడు గణేశ్‌మాదిగ పిలుపునిచ్చారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటున్నదన్నారు. వర్గీకరణ పేరిట ప్రలోభపెట్టి ఓట్లు దండుకుంటున్నారన్నారు. మాజీ మంత్రి, సీనియర్ నాయకుడైన మోత్కుపల్లి నర్సింహులుకు సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా నిరసన దీక్ష చేస్తున్న మోత్కుపల్లికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. మూడు దశాబ్దాలుగా మాదిగలను కాంగ్రెస్, బీజేపీలు అణచివేస్తున్నాయని, అలాంటి తరుణంలో మందకృష్ణ బీజేపీకి మద్దతు పలకడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మాదిగలంతా అండగా నిలబడాలన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ చలో నాగర్‌కర్నూల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు సందీప్‌మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు వెంకటేశ్, రమేశ్, కురుమయ్యమాదిగ, మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నవీన్‌రాజ్, మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లుకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

ఆమనగల్లుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్దండ, ఏప్రిల్ 20 : కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లులో శనివారం నిర్వహించిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి వెల్దండ మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. వెల్దండ మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి ముఖ్య కార్యకర్తలు మండల కేంద్రానికి వచ్చి అక్కడి నుంచి ఆమనగల్లు సమావేశానికి వెళ్లారు. ఈ సందర్భంగా వెల్దండ సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌ముదిరాజ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. కాంగ్రెస్ రైతులను, ప్రజలను మోసగించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రెడ్డి, హన్మంతునాయక్, శ్రీను, నిరంజన్, శేఖర్, మల్లేశ్, బాషాగౌడ్, ప్రవీణ్, ప్రసాద్, సజ్యానాయక్, శివ, రాజు, జగన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆదాయాన్ని పెంచాలి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 20 : ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని డిపో మేనేజర్ దేవరాజు పేర్కొన్నారు. టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పిలుపు మేరకు శనివారం నాగర్‌కర్నూల్ డిపో ఆధ్వర్యంలో లక్షే లక్ష్యం జెండాను మేనేజర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వస్తున్న ఆదాయానికి రూ.లక్ష అదనపు ఆదాయం తీసుకురావాలనే ఉద్దేశంలో లక్షే లక్ష్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కండక్టర్లు, డ్రైవర్లు ప్రతి స్టేజీ వద్ద బస్సు ఆపి ప్రయాణికులను గమ్యానికి చేర్చాలని సూచించారు. కలిసికట్టుగా పనిచేస్తే ఆర్టీసీ ఆదాయం మరింత మెరుగవుతుందన్నారు.

కార్యక్రమంలో ఏఎంఎఫ్ భాస్కర్, డీహెచ్ చారి, ఎస్‌బీ రెడ్డి, ఏడీసీలు శ్రీనివాసులు, యాదయ్య, జలీల్, ఏజే ప్రకాశ్, వీఎస్ నారాయణ, శ్రీనివాసులు, శ్రీనివాసులు, డీఎస్ నారాయణ, శ్యాంసుందర్‌రెడ్డి, పుష్పమ్మ, మణెమ్మ, పెంటయ్య, అనీత, సెక్యూరిటీ హెడ్‌గార్డ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సికిల్‌సెల్ వ్యాధి నిర్ధారణకు బయోమెట్రిక్

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 20 : ఆదివాసీ గిరిజనుల కోసం కేంద్రం ప్రవేశపెట్టిన జన్‌మన్ సికిల్‌సెల్ వ్యాధి నిర్ధారణకు ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో గిరిజన కుటుంబాల ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ లింక్‌తో వేలి ముద్రలను బయోమెట్రిక్ ద్వారా సేకరిస్తున్నట్లు సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఇన్‌చార్జి మెడికల్ అధికారి శివరాజ్ సిద్దార్థ్ తెలిపారు. శనివారం మండలంలోని సింగారంలో చందాపూర్ సబ్ సెంటర్ ఆరోగ్య కార్యకర్త సుస్మిత 35మంది గిరిజన కుటుంబాలను కలిసి వ్యాధి నిర్ధారణకు బయోమెట్రిక్ ద్వారా వివరాలను నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించే విధానం గురించి జిల్లా అధికారులు వైద్య సిబ్బందికి, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించామన్నారు. పేర్లు నమోదు చేయించే ప్రక్రియను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏఎన్ఎం, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పీహెచ్‌సీలకు అందజేసిన కిట్ల ద్వారా రక్త నమూనాలు సేకరించి జిల్లా దవాఖానకు పంపించాలన్నారు. కార్యక్రమంలో చందాపూర్ ఆరోగ్య ఉప కేంద్రం ఆరోగ్య కార్యకర్త సుస్మిత, ఆశ వర్కర్ ఇందిరమ్మ, గిరిజన కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రం సందర్శన

విద్యుదుత్పత్తిని పరిశీలిస్తున్న విద్యార్థులు

కొల్లాపూర్, ఏప్రిల్ 20 : కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం విజ్ఞాన క్షేత్రస్థాయి పర్యటన చేశారు. శ్రీశైలం డ్యాం, రాష్ట్ర పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్‌ని సందర్శించారు. డ్యాంతోపాటు పడమర విభాగ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ ఇంజినీరింగ్ అధికారులు విద్యుత్ ఉత్పత్తి విధానం గురించి అవగాహన కల్పించారు. విద్యుత్ ఉత్పత్తిని చేసే మిషన్ల పనితీరు, పరికరాలను క్షేత్రస్థాయిలో చూసి అనుభూతిని పొందారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎంఎన్ ఉదయ్‌కుమార్, అధ్యాపకులు రమేశ్‌కుమార్, స్వామిసాగర్, శివుడు, అనిత పాల్గొన్నారు.

వైభవంగా గరుడసేవ

చారకొండ, ఏప్రిల్ 20: సిరుసనగండ్లలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా అర్చకులు స్వామివారికి అభిషేకం, అర్చనాదులు, గరుడసేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ఆదివారం తెల్లవారుజామున పెద్ద రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామశర్మ, ఇన్‌ఛార్జి ఈవో శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ నిరంజన్, భక్తులు ఉన్నారు.

విరాళం అందజేత

తిమ్మాజిపేట, ఏప్రిల్ 20 : మండలంలోని అప్పాజిపల్లి లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి పెద్దకొత్తపల్లికి చెందిన నితీశ్‌రెడ్డి విరాళాన్ని అందజేశారు. ఆలయ నిత్యపూజ కోసం రూ.లక్ష శనివారం ఆలయ కమిటీ కార్యదర్శి రాంచంద్రారెడ్డికి నితీశ్‌రెడ్డి తల్లిదండ్రులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, బాలస్వామి, అర్చకులు హరిశర్మ, సాయిశంకర్ పాల్గొన్నారు.

గురుకులానికి విద్యార్థుల ఎంపిక

తిమ్మాజిపేట, ఏప్రిల్ 20 : మండలంలోని బావాజీపల్లి యూపీఎస్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు సమీక్ష, యశస్విని, భవ్యశ్రీ, అర్చన గురుకుల పాఠశాలకు ఎంపికవ్వగా, గ్రామానికి చెందిన ఎంఎన్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించారు. విద్యార్థినులకు ప్రోత్సహకంగా రూ.1,016 చొప్పున అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి నిరంజన్, ఉపాధ్యాయులు సుధాకర్‌గౌడ్, నిర్మలాదేవి, లక్ష్మణ్, శివసాగర్, భారతి, ఆసియాబేగం ఉన్నారు.

మొక్కలకు నీరు అందించాలి

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 20 : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని ఎంపీడీవో నాగేంద్ర శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. నర్సరీల్లో నాటిన మొక్కలు ఎండిపోకుండా పందిర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

పశువైద్య కేంద్రాల సందర్శన

రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా పశువైద్యధికారి రమేశ్

తిమ్మాజిపేట, ఏప్రిల్ 20 : మండల కేంద్రంతోపాటు మరికల్ పశువైద్య కేంద్రాలను జిల్లా పశువైద్యాధికారి జేవీ రమేశ్ శనివారం సందర్శించారు. రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న అన్ని రకాల టీకాలను పశువులు, జీవాలకు వేయాలన్నారు. రైతులతో మాట్లాడుతూ పశువైద్య శాఖ ద్వారా అందుతున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి శివరాజ్ ఉన్నారు.

లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్‌గా శ్రీను

తెప్ప శ్రీను

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 20 : నాగర్‌కర్నూల్‌కు చెందిన లయన్ తెప్ప శ్రీను లయన్స్ ఇంటర్‌నేషనల్ డిస్ట్రిక్ 320ఏ రీజియన్ చైర్మన్‌గా ఎంపికయ్యారు. శనివారం సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన 320ఏ డిస్ట్రిక్ కన్వెన్షన్‌లో డిస్ట్రిక్ గవర్నర్ లయన్ కోటేశ్వరరావు శ్రీనుకు 2024-2025 జోన్ రీజియన్ చైర్మన్‌గా నియామక పత్రాన్ని అందజేశారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

ఊర్కొండ, ఏప్రిల్ 20 : మండల కేంద్రంలో బీజేపీ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సంచార వైద్య సేవలు

మందులు అందజేస్తున్న దృశ్యం

బిజినేపల్లి, ఏప్రిల్ 20 : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లింగాసానిపల్లిలో వృద్ధులకు సంచార వైద్య సేవలు అందించారు. క్యాంప్‌లో 60ఏండ్లకు పైబడిన 54మందికి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా సెక్రటరీ రమేశ్‌రెడ్డి, యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్ పాల్గొన్నారు.

సిరాజుద్దీన్ మృతికి సంతాపం

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 20 : నాగర్‌కర్నూల్‌కు చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు, ఫ్రూట్ అసోసియేషన్ సభ్యుడు ఎండీ సిరాజుద్దీన్ మరణం మృతి బాధాకరమని సీపీఐ నాయకులు అన్నారు. శనివారం భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా అధ్యక్షుడు కృష్ణాజీ, సీపీఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ వెంకటయ్య, పట్టణ కార్యదర్శి గోపిచారి, శేఖర్, రామస్వామి, ఎండీ సలీం, ఎండీ జమీర్ ఉన్నారు.

నేటి నుంచి వార్షికోత్సవాలు

బిజినేపల్లి, ఏప్రిల్ 20 : మండలంలోని వడ్డేమాన్‌లో గల శనైశ్చరస్వామి ఆలయంలో ఆదివారం నుంచి మంగళవారం వరకు వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రావు, అర్చకుడు విశ్వనాథశాస్త్రీ తెలిపారు. బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

బాధితులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బండి రాముడును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం

కొల్లాపూర్, ఏప్రిల్ 20 : మండలంలోని ఎల్లూరులో బీఆర్ఎస్ నాయకుడు బండిరాముడు మోకాళ్ల ఆపరేషన్ చేయించికొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. సింగవట్నంలో అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ నాయకుడు గొల్లశ్రీను నివాసానికి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి వెళ్లి పరామర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటామన్నారు. బీరం వెంట ఎంపీటీసీ శంకర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులు, గ్రామాధ్యక్షుడు నిరంజన్, నాయకులు బాలవర్ధన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సోమిశెట్టిసరేశ్, సత్యనారాయణ, చిన్నారెడ్డి, మత్స్య సహకార సంఘం నాయకుడు సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు బిచ్చయ్య, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దీర్ఘకాల పోరాటాలు చేస్తాం

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి

చెర్కూర్‌లో పర్యటిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ, ఏప్రిల్ 20 : ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండలం చెర్కూర్, నారాయణపూర్ గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని, తక్షణమే మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 4 నెలల్లో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, బీఆర్ఎస్ నాయకులు అంజినాయక్, సతీశ్,